: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 5 | 30-10-2023 | పుటలు : 4







## సి.ఎస్.ఐ.ఆర్ - సి.ఎఫ్.టి.ఆర్.ఐ.తో నన్నయ వర్సిటీ ఎంవోయూ

**28.10.23 (మీడియాసెల్)**

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్) సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సి.ఎస్.ఐ.ఆర్.) మైసూరు వారితో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అవగాహన ఒప్పందం కుదిరింది. శనివారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఎంవోయు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు, డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య తోలేటి జానకిరామ్, సి.ఎస్.ఐ.ఆర్ - సి.ఎఫ్.టి.ఆర్.ఐ. డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ ఆచార్య పి.రామకృష్ణ, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, డీన్ ఫ్యాకల్టీ సైన్సెస్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విభాగాధిపతి డా.డి.కళ్యాణి లు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూనివర్సిటీ కూచిపూడి డిప్లమా విద్యార్థులు స్వాగతం సాంగ్ కు నృత్య ప్రదర్శన చేసి అతిథులను ఆహ్వానించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విభాగాధిపతి డా.డి.కళ్యాణి సభాధ్యక్షులు గా వ్యవహరించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆవిర్భావం, ప్రాంగణాలు, అనుబంధ కళాశాలలు అభివృద్ధి సంబంధిత వివరాలు తెలియజేసారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ ఆచార్య పి.రామకృష్ణ మాట్లాడుతూ సి.ఎస్.ఐ.ఆర్ మైసూరు వారితో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం ముఖ్య ఉద్దేశాలను వివరించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రోత్సాహతంతో నన్నయ యూనివర్సిటీ ఎంఎస్సీ ఫుడ్ టెక్నాలజీ కోర్సును ప్రారంభించామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో 42 సంవత్సరాల అనుభవాన్ని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సులో ఉపయోగించి మంచి ఫలితాలు వచ్చే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. దీనిలో భాగంగా సి.ఎస్.ఐ.ఆర్. తో ఎంవోయూ కుదుర్చుకున్నామన్నారు. నన్నయ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫుడ్ టెక్నాలజీ చేస్తున్న విద్యార్థులు మైసూర్ లోని సి.ఎస్.ఐ.ఆర్. లో ప్రాజెక్ట్ వర్క్ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఉన్నతమైన కలలు కని వాటిని సాధించి ఉన్నత స్నానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల మాట్లాడుతూ సి.ఎస్.ఐ.ఆర్. తో నన్నయ యూనివర్సిటీ ఎంవోయూ ద్వారా ఎంఎస్సీ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. డీన్ ఫ్యాకల్టీ సైన్సెస్ ఆచార్య వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వకాలంలో బయట ఫుడ్ తినడం అవమానంగా ఫీల్ అయ్యేవారని నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో బయట ఫుడ్ తినడం ఫ్యాషన్ గా మారిందన్నారు. నేటి ఆధునిక కాలంలో ఆహారపు అలవాట్లు ఏ విధంగా మారాయి అనే విషయాలను వివరించారు. డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య తోలేటి జానకిరామ్ మాట్లాడుతూ డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ ఆవిర్భావం, వికాసాలను తెలియజేసారు. హార్టికల్చర్ యూనివర్సిటీ ద్వారా గోదావరి జిల్లాల్లోని వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు హార్టికల్చర్ ఆఫీసర్లుగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడుతున్నారని చెప్పారు. ఎన్.ఐ.టి. తాడేపల్లిగూడెం, జె.ఎన్.టి.యు.కె., ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ సంయుక్తంగా క్లస్టర్ గ్రూప్ గా వివిధ విద్య, పరిశోధన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ, సి.ఎస్.ఐ.ఆర్ మైసూరు తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. త్వరలో సి.ఎస్.ఐ.ఆర్ మైసూరు తో డా.వై.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ ఎంవోయు కుదుర్చుకుంటుందన్నారు హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రచురించిన ప్రచురణలను వీసీ ఆచార్య కె.పద్మరాజుకు అందజేసారు.సి.ఎస్.ఐ.ఆర్ - సి.ఎఫ్.టి.ఆర్.ఐ. డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ సింగ్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీతో ఎంవోయు కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థులకు ఎంవోయు ద్వారా నూతన ఫుడ్ టెక్నాలజీ విషయాలు ప్రాక్టికల్ గా అర్థమవుతాయని చెప్పారు. నాణ్యమైన ఆరోగ్యవంతమైన జీవనంలో ఫుడ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మైసూర్ లో సి.ఎస్.ఐ.ఆర్. ఆవిర్భావాన్ని అందిస్తున్న సేవలను వివరించారు. ఫుడ్ సైన్స్ టెక్నాలజీ శక్తితో ప్రపంచంలోనే పాలు ఉత్పత్తులలో భారతదేశం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. భారతదేశంలోని ప్రముఖ జాతీయ అంతర్జాతీయ సంస్థలతో సి.ఎఫ్.టి.ఆర్.ఐ. సంబంధం కలిగి ఉందన్నారు. సి.ఎఫ్.టి.ఆర్.ఐ. ఫ్యామిలీలోనికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విద్యాసంస్థలు రావడం హర్షనీయమన్నారు. నాణ్యమైన ఆహారం తోనే నాణ్యమైన ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని చెప్పారు. ఈ ఎంవోయూ ద్వారా ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మంచి ఫలితాలు వస్తాయని ఆకాంక్షించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ మైసూర్ లోని సి.ఎఫ్.టి.ఆర్.ఐ. వంటి ప్రముఖ సంస్థలలో ఎంవోయు ద్వారా రెండు సంవత్సరాల ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సుకు మార్గనిర్దేశం చేయడం, ప్రోగ్రామ్ రూపకల్పన కోసం నిపుణులను బి.ఓ.ఎస్ కి నామినేట్ చేయడం, అతిథి ఉపన్యాసాలను నిర్వహించడం, చెల్లింపు ప్రాతిపదికన విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్‌ను ఆఫర్ చేయడం వంటి ప్రయోజనాలు అందుతాయన్నారు. అలాగే ఆదికవి నన్నయ యూనివర్సిటీ బాధ్యతలుగా ప్రాంతీయ సాంప్రదాయ ఆహారాలు మరియు ముడి పదార్థాలపై సర్వేలు నిర్వహించడం, సాంప్రదాయ మరియు ఇతర ఆహార పదార్థాల ప్రాసెసింగ్‌పై డేటా సేకరణ, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మొదలైన వాటి ద్వారా ఈ ప్రాంతంలో ఫుడ్ సైన్స్ మరియు వాటి సాంకేతికతలను ప్రోత్సహించడానికి మౌలిక సదుపాయాలు మరియు ఇతర సహాయాన్ని అందిస్తామన్నారు. 38 కోట్ల మంది ఆహారం లేక అలమటిస్తున్నారని తెలియజేసారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలలో ఐటి తరువాత ఫుడ్ రంగానికే ఎక్కువ ప్రాధాన్యత ఉందని చెప్పారు. మొదటి ఫుడ్ టెక్నాలజీ ల్యాబ్ మన వంటగది అని, మొదటి ఫుడ్ సైంటిస్ట్ అమ్మ అని తెలియజేసారు. స్థానికంగా లభించే తాటిరొట్టె, తాటితాండ్ర మరియు పిండవంటలు ఎంతో రుచిగాను, ఆరోగ్యంగాను ఉంటాయని తెలియజేసారు. 2024 లో 9 మిలియన్స్ ఉద్యోగావకాశాలు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తాయని ప్రముఖ పత్రిక ప్రచురణలను ఉదహరిస్తూ చెప్పారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ అందిస్తున్న ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరువాత అవగాహన ఒప్పందాలపై సి.ఎస్.ఐ.ఆర్ - సి.ఎఫ్.టి.ఆర్.ఐ. డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ లు సంతకాలు చేసి వీసీ ఆచార్య కె.పద్మరాజు సమక్షంలో ఎంవోయు పత్రాలను మార్చుకున్నారు. అనంతరం అతిథులను సన్మానించి అభినందించారు. మధ్యాహ్నం కార్యక్రమంలో సి.ఎస్.ఐ.ఆర్ - సి.ఎఫ్.టి.ఆర్.ఐ. డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ సింగ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఉపన్యాసాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.














# సంపాదకీయం



## బాపూ రమణీయం!

*"కొంటె బొమ్మల బాపు*
*కొన్ని తరముల సేపు*
*గుండె ఊయలలూపు*
*ఓ కూనలమ్మా!"*

అంటారు ఆరుద్ర గారు. సత్తిరాజు లక్ష్మీనారాయణ అంటే ఎవరికైనా తెలుస్తుందా! ఎవరాయన? అంటారు. బాపు అనగానే ముఖం వెలిగిపోతుంది ఆయన బొమ్మల్లాగా.

ఆయన కుంచె నుంచి వేలకొద్దీ రేఖాచిత్రాలు వెలువడ్డాయి. తెలుగులో వెలువడిన చాలా పుస్తకాల ముఖచిత్రాలు, పత్రికలు ఆయన ప్రతిభను నలదిక్కులా మోసుకెళ్ళాయి. ఎడారిలాంటి డ్రాయింగ్ పేపర్ ని దున్ని అందమైన బొమ్మల పంటలను గొప్పగా పండించారు. బాపు అని క్రింద సంతకం చేయవలసిన అవసరం లేకుండా అది బాపు బొమ్మ అని తెలుగు ప్రజలకు తెలిసేంతగా పరిచయం చేశారు.

"నా కథకి బాపు గారి చేత బొమ్మ వేయించండ"నే అభ్యర్థనను రచయితలు కథతో పాటు పంపించేవారట. బాపు బొమ్మ కథకు అందాన్ని, ముఖ్యమైన భావాన్నీ తీసుకొచ్చేది మరి. ఇంక కార్టూన్స్ విషయంలో ఎన్నో విద్దూరాలు,వెటకారాలు, వైరుధ్యాలు వందలకొద్దీ కడుపుబ్బా నవ్వించాయి.ముళ్ళపూడి వెంకటరమణ రాతలకి "బుడుగు" బొమ్మలు మర్చిపోగలమా!

జనార్దనాష్టకానికి, పౌరాణిక పాత్రలకి, రామాయణ భాగవత సంబంధమైన వాటికి వేసిన రేఖా చిత్రాల సౌకుమార్యం బాపుగారి ప్రతిభా భావుకతకు నిదర్శనం. అందాల రాముడు, సంపూర్ణ రామాయణం, సీతా కల్యాణం, పెళ్లి పుస్తకం, మిస్టర్ పెళ్ళాం, రాధాగోపాలం చలనచిత్ర కళా ప్రపంచంలో తీర్చిదిద్దిన ముత్యాల ముగ్గులు.

రమణ కలం నుంచి కథలు, బాపు కుంచె నుంచి బొమ్మలు విశేషంగా వెలువడి తెలుగువారిని ఉర్రూతలూగించాయి. వీరిద్దరి నుంచీ వెలువడిన హాస్యం తెలుగు వచన శైలిలో మనోహర లాస్యం చేసింది.బాపు రమణల మైత్రితో "సాక్షి" మొదటి చిత్రమైంది. ఒకరు మాటలతో ఇంద్రజాలం చేస్తే మరొకరు బొమ్మలతో మంత్ర నగరాన్ని సృష్టించారు. ఇదంతా తెలుగువారి అదృష్టం.

" చిన్నప్పుడు వంటింట్లో బొగ్గులతో నేలంతా బొమ్మలు వేసేవాణ్ణిట. మా నాన్నగారు అది చూసి ఏమిటీ పిచ్చి గీతలు అని కోప్పడ్డారు. ఆయన లాయరు.ఆయన ఆఫీసు కుర్చీలో కూర్చుని కేసు పేపర్ల చివర ఖాళీల్లో నేను బొమ్మలు వేసేవాడిని. అవి జాగ్రత్త పెట్టి క్లైంట్స్ కి చూపిస్తూ వీడే మావాడు అనేవారు. బొంబాయి జేజే స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ లో చేరతానంటే మాత్రం బొమ్మలు కూడూ,గుడ్డా పెట్టవురా! డిగ్రీ తెచ్చుకో. బొమ్మలు హాబీగా ఉంచుకో" అనే వారని ఉత్తమ యిల్లాలు మాఅమ్మ వ్యాసంలో రాసుకున్నారు బాపు.

బాపు,రమణల అనుభవాలన్నీ కోతికొమ్మచ్చి, ఇంకోతి కొమ్మచ్చి, ముక్కోతి కొమ్మచ్చి పుస్తకాలుగా రాస్తే రమణ తనను ఒంటరి చేసిన తర్వాత బాపు చివర్లో కొసరుకొమ్మచ్చి రాశారు. జీవితంలోని ఆటుపోట్లను, గాఢతను, విజేతల దినచర్యను, సరదాలను తెలుసుకోవటానికి ఇవి బాగా ఉపయోగపడతాయి. పుస్తకం చదవటమంటే గొప్ప రచయిత స్వయంగా మనతో సంభాషిస్తున్నట్లే కదా!




















కాకినాడ, వి. యస్. లక్ష్మి మహిళా డిగ్రీ అండ్ పి.జి.కళాశాల, ప్రిన్సిపాల్ వి. సంధ్య నన్నయ యూనివర్సిటీలో వీసీ పద్మరాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు దీనిలో పాల్గొన్నారు.



ఐ.సి.ఎ.ఆర్ - సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, డైరెక్టర్ డా. ఎం శేషు మాధవ్ నన్నయ యూనివర్సిటీలో వీసీ ఆచార్య కె పద్మరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్‌తో నన్నయ వర్సిటీ ఎంవోయు

**ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయు) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులకు, విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఎంవోయు తో పాటు ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ వారు నిర్వహించిన వర్క్ షాప్ కు విశేష స్పందన వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను, ప్రయోజనాలను అభిప్రాయాలను తెలుసుకుందాం.**

## వినూత్న విద్యా విధానాలు అందిస్తున్నాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రముఖ్య కంపెనీలతో ఎంవోయులు కుదుర్చుకున్నాం. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం ఆదికవి నన్నయ యూనివర్సిటీతో ఎంవోయు జరగడం ఆనందంగా ఉంది. ఐటీ, కంప్యూటర్ రంగంలో విశేష ప్రాధాన్యత ఉన్న నూతన కోర్సులు ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ అందుబాటులోకి తీసుకు వస్తుంది. కంపెనీలకు సరిపడే సాంకేతిక పరిజ్ఞానంతో అకడమిక్ కరిక్యులమ్ లో సంబంధిత సబ్జెక్టులను పొందుపరచి విద్యార్థులకు ముందుగానే అవసరమైన నైపుణ్యాలను, విజ్ఞానాన్ని అందించేందుకు ఉపయోగపడుతుంది. విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీస్ ని కంపెనీల సహకారంతో అందుకుంటున్నారు. కోవిడ్ సంక్షోభం తరువాత ఆన్లైన్ లెర్నింగ్ ఎక్కువగా అందుతుంది. జాతీయ విద్యావిధానానం 2020 అమలులో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ద్వారా అందించే సేవలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని సాంకేతిక రంగంలో నన్నయ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

**ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్**

## నన్నయ యూనివర్సిటీ సువర్ణ అధ్యాయం

ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో అవగాహన ఒప్పందం ఆదికవి నన్నయ యూనివర్సిటీకి సువర్ణ అధ్యాయంగా చెప్పవచ్చు. దీని వలన అధ్యాపకులకు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి పరిజ్ఞానాన్ని పొందే అవకాశం ఉంటుంది. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ఈ ఎంవోయు కుదుర్చుకున్నాం. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ని పూర్తి స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలు చేస్తుందని అన్నారు. సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రపంచంలోని ఐటీ రంగంలో ప్రతి నలుగురిలో ఒక తెలుగువాడు ఉంటారని తెలిపారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ఎంవోయు తో విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలకు కూడా ప్రయోజనాలు కలుగుతుంది.

**ఆచార్య కె.పద్మరాజు, వైస్ ఛాన్సలర్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ**

## విద్యాలయాలకు, సంస్థలకు మధ్య వారధి

ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ లో 20 వేల కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఎంవోయు ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, శిక్షణ పొందవచ్చు. శిక్షణ పూర్తి అయిన తదుపరి సర్టిఫికెట్స్ అందిస్తాం, వాటిద్వారా ఓపెన్ మార్కెట్ లో మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ కోర్సులు చేయడం ద్వారా మిగిలి వారి కంటే టెక్నాలజీలో ఉన్నతంగా ఉంటారు. విద్యాలయాలకు, సాఫ్ట్ వేర్ సంస్థలకు మధ్య దూరాన్ని తగ్గించేందుకు ఈ ఎంవోయు వారధిలా ఉపయోగపడుతుంది. లైఫ్ లాంగ్ లెర్నర్ లాగా ఉన్న వారి ఆలోచనలు ఉన్నతంగా ఉంటాయి. ఇటీవల కాలంలో ట్రెండింగ్ లో ఉన్న చాట్ జిపిటి, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఆటోమేషన్, ఎనలిటిక్స్, బ్లాక్ చైన్, బిగ్ డేటా టెక్నాలజీస్, సి లాంగ్వేజ్, సైబర్ సెక్యూరిటీ, కోడింగ్, డేటా సైన్స్, ఎడ్జ్ కంప్లీటింగ్ వంటి టెక్నాలజీస్ పై పట్టు విద్యార్థులు పట్టు సాధించాలి. ఈ పోటీ ప్రపంచంలో అనవసరమైన ఫన్స్ కోసం సమయాన్ని వృదా చేయకండి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటేనే బంగారు భవిష్యత్ ఉంటుంది.

**తిరుమల అరోహి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్**

## ఎంవోయు అనుబంధ కళాశాలలకు ఎంతో ఉపయోగం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంవోయు కుదుర్చుకోవడం ద్వారా అనుబంధ కళాశాలల విద్యార్థులకు, అధ్యాపకులకు ఉచితంగా ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ సంస్థ అందించే శికణను తీసుకోవడానికి అవకాశం లభించింది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ అందించే సర్టిఫికెట్టు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఎక్కువ మంది స్టూడెంట్స్ రిజిస్ట్రేషన్ చేయించుకొనే విధంగా ప్రయత్నిస్తున్నాం. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. అకడమిక్ బ్యాంక్ క్రెడిట్స్ కు హెల్ప్ అవుతుంది. ప్రముఖ సంస్థల్లోని టెక్నాలజీ విషయంలో విద్యార్థులు చదువుతో పాటు తెలుసుకోవడానికి వీలవుతుంది. భవిష్యత్ లో మంచి ఉద్యోగాలకు మార్గం సులభతరం అవుతుంది. వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల అరోహి లకు అభినందనలు.

**తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపల్, రాజమహేంద్రి కాలేజ్**

## విద్యార్థులకు ఎంతో ప్రయోజనం..

ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉంది. ఈ ఎంవోయు ద్వారా విద్యార్థులు ఉచితంగా నాణ్యమైన సాంకేతిక విద్యను నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ వంటి సంస్థ అందించే శికణ, సర్టిఫికెట్టు భవిష్యత్ లో విద్యార్థుల ఉద్యోగాలకు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రముఖ సంస్థలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునేందుకు ఇది చక్కని అవకాశం. విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలి.

**ఆచార్య జి.సుధాకర్, రిజిస్ట్రార్,
ఆదికవి నన్నయ యూనివర్సిటీ**

## ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్..

ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ఉచిత ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్. ఇది టెక్నాలజీలో గైడెడ్ ట్రైనింగ్ మరియు టెక్, నాన్ టెక్ మరియు సపోర్ట్ రోల్స్‌లో నిరుద్యోగుల రీస్కిల్లింగ్‌ను పరిష్కరించడానికి క్యూరేటెడ్ కంటెంట్‌ను అందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ప్రాప్యత, వ్యక్తిగతీకరించిన అభ్యాస మార్గాలు మరియు ధృవీకరణ అవకాశాలు పై వర్క్‌షాప్ ప్లాట్‌ఫారమ్ లో తెలియజేసారు. ఈ వర్క్‌షాప్ ప్రతి వ్యక్తి యొక్క డిజిటల్ లెర్నింగ్ మరియు అప్‌స్కిల్‌ను మెరుగుపరచడానికి మరియు ఉద్యోగానికి సిద్ధంగా ఉండటానికి ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ అందించే వనరులను ఉపయోగించుకునే అవకాశాన్ని ఇస్తుంది. దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్ లో మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**కె.శ్రీహర్ష, యూనివర్సిటీ ఇంజనీరింగ్ అధ్యాపకులు**

## ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ వర్క్‌షాప్ విజయవంతం

అప్ స్కిలింగ్ యొక్క అవసరతను దృష్టిలో పెట్టుకుని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పద్మరాజు ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ తో అవగాహన ఒప్పందం మరియు వర్క్ షాప్ లను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా సీనియర్ బిజినెస్ మేనేజర్ లెర్నింగ్ – ఇన్ఫోసిస్ డా.ఎస్.మీనాక్షి, ఇన్ఫోసిస్ లెర్నింగ్ స్పెషలిస్ట్ సహన కుమారస్వామి రిసోర్స్ పర్సన్స్ గా హాజరై నూతన టెక్నాలజీస్ కు సంబంధించిన అంశాలను ప్రెజెంటేషన్ ద్వారా అందించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ అధ్యాపకులతో పాటు అనుబంధ కళాశాలల నుండి అధ్యాపకులు హాజరై విలువైన సందేశాలను నూతన సాంకేతిక పరిజ్ఞాన అంశాలను తెలిసుకున్నారు. అలాగే ఎంవోయు లో భాగంగా ఇంజనీరింగ్ కోర్సులలోని అకడమిక్ కరిక్యులమ్ లో మార్పులు చేసి సంస్థలకు అవసరమైన విజ్ఞానాన్ని విద్యతో పాటు అందిస్తాం. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ఎంవోయు, వర్క్ షాప్ కు సహకరించిన అందరికీ ధన్యవాదాలు.

**డా.వి.పెర్సిస్, డైరెక్టర్, ఐ.క్యూ.ఎ.సి.**





















## సిఎం జగన్ ను కలిసిన వీసీ ఆచార్య కె.పద్మరాజు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. జక్కంపూడి గణేష్, సుకీర్తి ల రిసెప్షన్ కు హాజరైన సిఎం జగన్ ను హెలిపాడ్ వద్ద వీసీ పద్మరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జక్కంపూడి గణేష్, సుకీర్తి ల రిసెప్షన్ లో పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఫ్రీడమ్ వాక్




**27.10.23 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఎన్ఎస్‌-ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రీడం వాక్ ఫర్ ఫోర్ కిలోమీటర్స్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఎన్ఎస్‌-ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వై శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డా. కె. సుబ్బారావు, ఈసీ మెంబర్ డా. నూకరత్నం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. ఎం.గోపాలకృష్ణ, డా. ఎన్.రాజశేఖర్, డా. అలీస్ జోయ్, ఫిట్ ఇండియా యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం వి ఎస్ ఎస్ ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

